స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు, నిందితులతో ఎస్ఆర్‌నగర్ ఏసీపీ వెంకటరమణ, ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, పోలీసులు

పగలు వంటపని.. రాత్రి చోరీలు

ర్యాపిడో బుక్‌చేసుకుని హాస్టళ్లలో సెల్‌ఫోన్లు దొంగతనం

రెండు కమిషనరేట్ల పరిధుల్లో చెలరేగిన నేపాల్ దొంగలు

ఇద్దరు నిందితులు అరెస్ట్ ..51 సెల్‌ఫోన్లు స్వాధీనం

వెంగళరావునగర్, డిసెంబర్ 19: పగలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వంట చేస్తూ.. రాత్రి సమయాల్లో హాస్టళ్లలో ఫోన్ల చోరీలకు పాల్పడుతున్న నేపాల్‌కు చెందిన ఇద్దరిని ఎస్ఆర్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 51 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, డీఐ గోపాల్‌లతో కలిసి ఏసీపీ వెంకటరమణ వివరాలను వెల్లడించారు. నేపాల్‌కు చెందిన గోవింద్ భండారి, హిక్‌మత్ రావల్‌లు బావమరుదులు. జీవనోపాధి నిమిత్తం 6 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చారు. గోవింద్ హైటెక్‌సిటీ వద్ద ఫాస్ట్ ఫుడ్‌సెంటర్‌లో, రావల్ రాణిగంజ్‌లోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో వంట పనిచేస్తుంటారు. అయితే.. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో పగలు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో వంటయ్యాక.. రాత్రయ్యాక ర్యాపిడో బైక్ బుక్ చేసుకుని హాస్టళ్లలో సెల్‌ఫోన్లను చోరీ చేస్తున్నారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఎస్ఆర్‌నగర్‌లోని హాస్టళ్లే కాకుండా సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌ల పరిధుల్లోని హాస్టళ్లల్లో కిటికీల పక్కన, బ్యాగుల్లో, పుస్తకాల మాటున, ట్రేలలో పెట్టుకున్న సెల్‌ఫోన్లను గోవింద్ కాజేసి.. రావల్‌కు ఇచ్చేవాడు. ఈ సెల్‌ఫోన్లన్నీ నేపాల్ దేశానికి తీసుకెళ్లి విక్రయించాలని భావించారు.

సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా..

కాగా.. సెల్‌ఫోన్ల చోరీలపై బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఆర్‌నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎస్ఆర్‌నగర్ ప్రాంతంలో లభ్యమైన సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా ర్యాపిడో బైక్‌పై వచ్చి చోరీలకు పాల్పడ్డాడని నిర్ధారణకు వచ్చి..బైక్ బుక్ చేసిన కస్టమర్, ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడిని గుర్తించారు. చోరీ చేసిన ఫోన్లన్నీ నేపాల్‌కు తీసుకెళ్లేందుకు హైటెక్ సిటీ రైల్వేస్టేషన్‌కు వారిద్దరు చేరుకోగా.. పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరం ఒప్పుకున్నారు. నిందితుల నుంచి 51 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. రికవరి చేసిన సొత్తు రూ.10.20 లక్షలు విలువ ఉంటుందని ఏసీపీ చెప్పారు.

లగచర్ల రైతులకు బెయిల్‌పై హర్షం

రైతులకు అండగా న్యాయపోరాటానికి సిద్ధం: బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : లగచర్ల రైతులకు బెయిల్ మంజూరు కావడంపై లీగల్‌సెల్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల రైతులపై సీఎం రేవంత్‌రెడ్డి కుట్రపూరితంగా ఇబ్బందులకు గురిచేసి జైలుకు పంపినా .. కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై బీఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు శుభప్రద్‌పటేల్, రాంచెందర్‌రావు, కిరణ్‌కుమార్, లక్ష్మణ్‌లు సంతోషం వ్యక్తం చేశారు. లగచర్ల రైతులకు రూ.9లక్షలను బీఆర్ఎస్ పార్టీ తరపున జమానత్‌ల రూపంలో కోర్టులో డిపాజిట్ చేయగా... రైతులకు అండగా న్యాయపోరాటం చేసేందు సిద్ధంగా ఉన్నామని న్యాయవాదులు హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యేకు రూ.50వేల చొప్పున ఇద్దరి పూచీకత్తు, మిగతావారికి రూ.20వేల చొప్పున ఇద్దరి పూచీకత్తును డిపాజిట్ల రూపంలో ఏసీబీ కోర్టుకు సమర్పించారు. జమానత్ సమర్పించిన తర్వాత రిమాండ్‌ఖైదీలను విడుదల చేయాలని కోర్టు నుంచి విడుదల పత్రాలను జైలుకు పంచించారు. బెయిల్ ఉత్తర్వులో పేర్కొన్న విధంగా మాజీ ఎమ్మెల్యేతో సహా 24మంది రైతులు వారానికి ఒక్కరోజు 3నెలలపాటు బొంరాస్‌పేట్ పోలీసుల ఎదుట హాజరుకావాలని ఉత్తర్వులో పేర్కొంది. చర్లపల్లి జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యేతోపాటు రైతులు, సంగారెడ్డి జైలులో 17మంది రైతులు విడుదలయ్యారు. ముఖ్యమంతి స్వంత నియోజకవర్గం కొడంగల్‌లో కాంగ్రెస్ పట్టు సడలిందని, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఇక ఓటమి ఖాయమని లీగల్ సెల్ సభ్యులు తెలిపారు. బెయిల్ మంజూరుకాకుండా ప్రభుత్వం తరపున సీఎం నానా ఇబ్బందులకు గురిచేసినప్పటికీ చివరకు న్యాయమే గెలిచిందన్నారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో సహా 24మంది రైతులను చిత్రహింసలకు గురిచేశారని తెలిపారు. పీడీపీపీ ప్రత్యేక కోర్టును నాంపల్లికి మార్చేందుకు జారీ చేసిన జీఓ ప్రకారం ప్రభుత్వం కావాలని ఆలస్యం చేసిందన్నారు. 27 జీఓ విడుదలైన నాటినుంచి ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా తాత్సారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెయిల్ రాకుండా కస్టడీ పేరిట అధికారులపై ప్రభుత్వం ఒత్తిడి తెచ్చిందన్నారు. రైతులపై నమోదు చేసిన హత్యాయత్నంతో పాటు ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, చట్టం ప్రకారం జోడించిన సెక్షన్లతో ఈ కేసుకు పొంతనలేదన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో రోటిబండతండా, లగచర్ల, పోలేపల్లి, హకీంపేట్, ఇతర గ్రామాల్లో కాంగ్రెస్‌ను ఖతం చేస్తామని రైతులు శపథం చేశారన్నారు. అభం శుభం ఎరుగని అమాయక రైతుల భూములను గుంజుకునేందుకు సీఎంతో పాటు అతని సోదరుడు తిరుపతిరెడ్డి చేస్తున్న దారుణాలపై న్యాయపోరాటం చేస్తామని బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు ధీమా వ్యక్తం చేశారు.

లగచర్ల రైతులు జైలు నుంచి విడుదలయిన సందర్భంగా గురువారం రాత్రి తెలంగాణ భవన్ వద్ద సంబురాలు

గర్ల్‌ఫ్రెండ్‌కు టోకరా..

వెంగళరావునగర్, డిసెంబర్ 19 : స్నేహమనే ముసుగులో గర్ల్‌ఫ్రెండ్‌ను నమ్మించి.. ఆమె క్రెడిట్‌కార్డుతో ఖరీదైన ఫోన్ కొనుగోలు చేసి ముఖం చాటేశాడు. మధురానగర్ పోలీసుల వివరాల ప్రకారం.. ములుగు జిల్లాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరైన యువతి (25) మధురానగర్‌లోని లేడీస్ హాస్టల్లో నివాసముంటుంది. ఆరు నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో సాయి అనే వ్యక్తి ఆమెకు పరిచయమయ్యాడు. ఫ్రెండ్‌షిప్ పేరుతో దగ్గరయ్యాడు. ఇద్దరూ చాటింగ్ చేసుకుంటూ కబుర్లు చెప్పుకునేవారు. ఈ క్రమంలో తాను కొత్త సెల్‌ఫోన్ కొనాలని అందుకు డబ్బు కావాలని చెప్పగా యువతి ఈనెల 4న తన క్రెడిట్ కార్డు డిటైల్స్‌ను చెప్పింది. వాటితో సాయి రూ.63వేలు విలువైన సెల్‌ఫోన్ కొనుగోలు చేశాడు. ఆ తర్వాత ఆమె ఇన్‌స్టా అకౌంట్, ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశాడు. దాంతో తాను మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతులు లేని మెడికల్ షాపులపై డీసీఏ దాడులు

సిటీబ్యూరో, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): అనుమతి లేకుండా ఔషధాలు విక్రయిస్తున్న మెడికల్‌షాప్‌లు, క్లినిక్‌లపై డీసీఏ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.35వేల విలువ చేసే పలు రకాలు అనుమతి లేని ఔషధాలను సీజ్ చేశారు. డీసీఏ డీజీ వీబీ కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం...కుత్బుల్లాపూర్ డీసీఏ జోన్ పరిధిలోని వంపుగూడ బండమైసమ్మ నగర్, కాప్రా మల్కాజిగిరి-మేడ్చల్ జిల్లాలో నిర్వహిస్తున్న క్లినిక్‌కు అనుబంధంగా ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీభవానీ మెడికల్ అండ్ జనరల్ స్టోర్ పేరుతో మందుల దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు గురువారం క్లినిక్‌తో పాటు మెడికల్ షాప్‌పై దాడులు జరిపారు. ఈ దాడుల్లో క్లినిక్‌లో వైద్యుడి స్థానంలో అర్హత లేని ఒక యువతి ఉన్నట్లు గుర్తించిన అధికారులు అనుమతి లేకుండా ఔషధాలు విక్రయిస్తున్న మెడికల్‌షాప్‌లోని రూ.35వేల విలువ చేసే 76రకాల మందులను సీజ్ చేసి, కేసు నమోదు చేశారు.

పోలీసు కుటుంబాలకు భద్రత చెక్కులు

సిటీబ్యూరో, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): వివిధ కారణాలతో మృతి చెందిన పోలీసుల కుటుంబ సభ్యులకు గురువారం కమిషనరేట్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు భద్రత చెక్కులను అందించారు. భువనగిరి ఆర్మ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు భార్య సునీతకు భద్రత నుంచి రూ. 7,94,120, రోడ్డు ప్రమాదంలో చనిపోయిన రామన్నపేట హెడ్ కానిస్టేబుల్ జ్ఞానశ్యాంసుందర్ రావు భార్య జ్యోతికి రూ. 15,94,960లు అందజేశారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించినవారు అకాల మరణంతో జరిగిన లోటును ఎవరూ పూడ్చలేరని సీపీ అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలు గురించి అడిగి తెలుసుకొని, విపత్కర పరిస్థితుల్లో అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. వారికి రావాల్సిన పెన్షన్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మినిస్టీరియల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ శివకుమార్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్ భద్రారెడ్డి పాల్గొన్నారు.

నేడు రాష్ట్రపతి రాక.. ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): నేడు సైనిక్‌పురిలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కుషాయిగూడ, మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని సీపీ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. సైనిక్‌పురిలోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌ను ఆమె సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ ఆంక్షలు ఉంటాయన్నారు. వాహనదారులు ఆంక్షలు కొనసాగే సమయంలో ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లి ట్రాఫిక్ ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని సీపీ సూచించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లొద్దు

టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

హైదరాబాద్, డిసెంబర్ 19 (నమస్తేతెలంగాణ) : అమాయకులను ఆన్‌లైన్ జూదం(బెట్టింగ్) కూపంలోకి లాగేందుకు కొందరు చిత్ర విచిత్ర వేషాలు వేస్తున్నారంటూ టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ ఆకతాయి సామాజిక మాధ్యమంలో పోస్టుచేసిన వీడియోను ఆయన షేర్ చేశారు. తమ వ్యక్తిగత స్వార్థం కోసం ఎంతో మందిని ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించే ఇలాంటి సంఘ విద్రోహ శక్తుల వలలో చిక్కుకోవద్దని ఆయన యువతను హెచ్చరించారు. బెట్టింగ్‌నకు బానిసై విలువైన భవిష్యత్‌ను చేజేతులా నాశనం చేసుకోవద్దని సజ్జనార్ హితవుపలికారు. ఈ మేరకు ఆయన వీడియోను షేర్ చేశారు. ఇటీవల కాలంలో బెట్టింగ్ యాప్‌ల బారినపడి కొంతమంది యువత విలువైన డబ్బును పోగొట్టుకుంటున్నారు. మరికొందరు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇటీవలకాలంలో ఇలాంటి ఘటనలు మరింతగా పెరుగుతున్నాయి. బెట్టింగ్ యాప్‌ల జోలికి పోవద్దని పోలీసులు ఎంత హెచ్చరిస్తున్నప్పటికీ పెడచెవిన పెట్టడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.

అపరిశుభ్రంగా వంటగదులు..

గడువు ముగిసిన ఆహార పదార్థాలతో ఫుడ్ తయారీ

కొనసాగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

సిటీబ్యూరో, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించని వ్యాపారస్తులపై ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారుల చర్యల పరంపర కొనసాగుతోన్నది. సికింద్రాబాద్ ఎంజీ రోడ్‌లోని సర్వీ రెస్టారెంట్ అండ్ బేకరీలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కేక్‌ల తయారీకి ఉపయోగించే కంటైనర్లు తుప్పు పట్టాయని గుర్తించారు. జీడిపప్పు బిస్కెట్లు, ఉస్మానియా బిస్కెట్లు, బోర్న్ విటా బిస్కెట్లు మొదలైన ఆహార వస్తువుల ప్యాకెట్లు, కిచెన్ ఫ్లోర్ అపరిశుభ్రంగా ఉన్నట్లు తేల్చారు. రిఫ్రిజిరేటర్ మూత తుప్పు పట్టి ఉందని, ఉష్ణోగ్రత రికార్డులు నిర్వహించడం లేదని తేల్చారు. సికింద్రాబాద్ పార్కులేన్ గోల్డెన్ డ్రాగన్ రెస్టారెంట్‌లో సింథటిక్ ఫుడ్‌కలర్స్, గడువు ముగిసిన రా చికెన్ 8 కేజీలు, లెగ్ బోన్‌లెస్ చికెన్ రెండు కేజీలను సీజ్ చేశారు. లేబుల్ లేని నూడుల్స్ ప్యాకెట్లు 32 కేజీలను స్వాధీనం చేసుకున్నారు. వంటగది అపరిశుభ్రంగా ఉందని తేల్చారు. బేగంపేటలోని ఫ్యాయడైజ్ సర్కిల్ చిల్లిస్ రెస్టారెంట్ వంటగదిలో ప్రత్యక్షంగా బొద్దింకల దాడిని గమనించారు. కాలంచెల్లిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. రిఫ్రిజిరేటర్‌లోని కొన్ని ఆహార వస్తువులకు లేబులింగ్ వేయలేదని, వెజ్, నాన్‌వెజ్ ఫుడ్‌కలిపి ఫ్రిజ్‌లో నిల్వ చేసినట్లు గుర్తించారు. సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకున్నట్లు ఫుడ్‌సేఫ్టీ విభాగం అధికారులు తెలిపారు.

ఎట్టకేలకు జీహెచ్ఎంసీ బడ్జెట్ ఖరారు

రూ. 8400 కోట్లతో తాజా ముసాయిదా

23న స్టాండింగ్ కమిటీ ముందుకు ప్రతిపాదన

సిటీబ్యూరో, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ) : ఎట్టకేలకు రానున్న ఆర్థిక సంవత్సరం (2025-26)కు సంబంధించిన బడ్జెట్‌ను ఖరారు చేశారు. రూ.8400కోట్లతో తాజా ముసాయిదాను సిద్ధం చేసిన అధికారులు ఈ నెల 23న జరిగే స్టాండింగ్ కమిటీ సమావేశంలో సభ్యుల ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఫైనాన్స్ విభాగం అధికారులు వివరించనున్నారు. ఆదాయానికి, వ్యయానికి పొంతనలేదని గత స్టాండింగ్ కమిటీ సమావేశంలో అభ్యంతరాలు వ్యక్తం చేయడం, బడ్జెట్ పారదర్శకంగా ఉండాలని సభ్యుల సూచనల మేరకు మార్పులు చేశారు. రూ.8340 కోట్లతో రూపొందించిన బడ్జెట్ సభ్యుల సూచనల మేరకు బడ్జెట్‌ను రూ. 60కోట్ల మేర పెంచి రూ. 8400కోట్లుగా సిద్ధం చేశారు. బల్దియాకు ఆదాయాన్ని సమకూర్చే ప్రాపర్టీ ట్యాక్స్, ట్రేడ్ లైసెన్స్, ఎస్టేట్స్, ప్రకటనల నుంచి రావాల్సిన రెవెన్యూ సక్రమంగానే చూపించారా ? లేదా అన్నది సోమవారం జరిగే స్టాండింగ్ సమావేశంలో తేలనున్నది.

మద్యం మత్తులో సీఐ వాహనాన్ని..

బంజారాహిల్స్, డిసెంబర్ 19: మద్యం మత్తులో ఓ వ్యక్తి కారు నడిపిస్తూ పోలీస్ వాహనాన్ని ఢీకొట్టాడు. జూబ్లీహిల్స్ పోలీసు వివరాల ప్రకారం.. జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర రెడ్డి ఓ కేసు దర్యాప్తు నిమిత్తం సిబ్బందితో కలిసి ఈనెల 17న రాత్రి 9గంటల ప్రాంతంలో పోలీసు వాహనంలో జూబ్లీహిల్స్ రోడ్ నం. 10లోని హైలమ్ కాలనీకి వెళ్లి తిరిగి వస్తున్నారు. సైలా కిచెన్ సమీపంలోకి రాగానే రాంగ్‌రూట్‌లో వేగంగా వచ్చిన కియా సెల్టోస్ కారు(టీఎస్ 09 ఎఫ్‌జే1134) ఇన్‌స్పెక్టర్‌కు చెందిన ఇన్నోవా కారును ఢీకొట్టింది. దీంతో కారు ముందుభాగం ధ్వంసం అయింది. ఎదురుగా వచ్చిన కారు నడిపింది జూబ్లీహిల్స్‌కు చెందిన వ్యాపారి చావా శ్రీధర్‌రెడ్డిగా గుర్తించారు. పీకల దాకా మద్యం సేవించి కారు నడిపినట్లు బ్రీత్ అనలైజర్ పరీక్షలో తేలింది. ఈ మేరకు పోలీస్ వాహనం నడిపిస్తున్న హోంగార్డు రాజేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చావా శ్రీధర్‌రెడ్డిపై బీఎన్ఎస్ 281, 125, ఎంవీ యాక్ట్‌తో పాటు పీడీపీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326901

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

FLAT FOR SALE

★Sai Teja Challa Elite, Thukkuguda Beside HP Petrol Bunk Line, E, W, N/F 2 & 3BHK (1150 & 1895 S.Ft.), No GST & Ready to move. 8008747444 / 9010047444. New Year Offer Price. NT-327353

HOUSE FOR SALE

★Tukaram Gate, Near Rio Point Hotel, 58 Sq.yds., G+3 House for Sale @ 1.10 Cr. Negotiation. Rent Coming 28K. Contact: 9966901862 / 9246967172. NT-326911

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు ''డెలివరీ బాయ్స్'' కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961. NT-339206

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670. NT-339207

CHANGE OF NAME

★I, Smt. A. NIRMALA KANTHI WESLEY, D/o. Vijaya Bhaskar Kumar Tullimalli, Qualification: M.A., ML (A.U), Designation: Director, WDCW Department, H.No. 8-3-222, Vengalarao Nagar, Beside Madhura Nagar Metro Station, Ameerpet, Hyderabad, shall henceforth be known as A.KANTHI WESLEY. NT-Venkat

★I, MATHAI KAKKANAPALLIL JOHN, S/o. Mathai John KakkanaPallil, R/o. G Sector, Ayodhya Bhopal has Changed My Name from KUNJKUNJ J MATHEW to "MATHAI KAKKANAPALLIL JOHN" for all purposes. NT-337712

★I, P.SIDDARTH alias PATHIPAKA SIDDARTH, S/o. Pathipaka Sathyanarayana Swamy, R/o. H.No. 32-75/1/B, Sainik Nagar, RK Puram, Neredmet, Medchal-Malkajgiri, TG-500 056 has Changed My Name from P.SIDDARTH alias PATHIPAKA SIDDARTH to SIDDARTH PATHIPAKA. NT-327403

★I, P.SHRINATH alias PATHIPAKA SHRINATH, S/o. Pathipaka Sathyanarayana Swamy, R/o. H.No. 32-75/1/B, Sainik Nagar, RK Puram, Neredmet, Medchal-Malkajgiri, TG-500 056 has Changed My Name from P.SHRINATH alias PATHIPAKA SHRINATH to SHRINATH PATHIPAKA. NT-327403

★I, MALLESWARAPU ANNAPURNA, D/o. Malleswarapu Satyanarayana, R/o. Plot No. 540, 541, Padmaja Paradise, Pragathi Nagar, Nizampet, Medchal-Malkajgiri Dist., T.S., have Changed My Name from ANNAPURNA ADAPAKA to MALLESWARAPU ANNAPURNA, W/o.Adapaka Veera Venkata Rao for all purposes. NT-Par

★I, BASWARAJ, S/o. Sharnappa, R/o. Dadgi, Bidar, Karnataka-585 328. My Name BASWARAJ which is mentioned in My Aadhar, PAN and PNB Bank Records. BASWARAJ MAKA which is mention in My PNB MetLife Policy. Both the Names belongs to one and same person only. NT-337712

LOST

★I, MEKALA PRABHAKAR REDDY, S/o. Mekala Venkata Reddy, R/o. Plot No. 15-21-149/3/1, Balaji Nagar, Kukatpally, T.S. I herewith state that My Original Passport bearing No: K9090498 was Lost on 15-12-2024 while I was shopping at Vijetha Super Market, Miyapur. If anybody found, please Contact: 9963229512. NT-337756

LOST

★I, Smt. ALETI SRILATHA, W/o. Aleti Jaggareddy, R/o. H.No. 6-63, Canara Nagar, Peerzadjiguda, Medipally, Medchal-Malkangiri Dist. I Lost My Original Passport bearing No: M2633518. If any found, Call: 9247136331. NT-326624

★I, ANANDESHI GNANESHWAR, S/o. Late Buchaiah, R/o. H.No. 1-7-632/2/1, Gemini Colony, Musheerabad, Hyderabad-20, Telangana, have Lost My Original Passport bearing No: W4011795 while renovating My home. If found, please Call: 9030817567. NT-99337

★I, ANANDESHI KALYANI, S/o. Anandeshi Gnaneshwar, R/o. H.No. 1-7-632/2/1, Gemini Colony, Musheerabad, Hyderabad-20, Telangana, have Lost My Original Passport bearing No: W4004645 while renovating My home. If found, please Call: 9030817567. NT-99337

★I, RACHAMALLA BAPU REDDY, S/o. Rachamalla Narsaiah, R/o. H.No. 8-43/8/U/5/7/302, Sai Balaji Arcade, Boduppal, Medchal-Malkajgiri Dist. I Lost My Original Sale Deed bearing No. 4491/2015, SRO Ghatkesar. If any found, Call: 9052525242. NT-32664

పోయినవి

★నేను, అనగా ఆరెకట్ల కళ్యాణి, W/o. హనుమంతరావు, గుంటూరు జిల్లా, కొరిటిపాడు, రెడ్లబజారు, డోర్ నెం. 4-7-82, తేది: 08-12-2024న హైదరాబాద్‌లోని అబిడ్స్ ఏరియాలో ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో సంతకాలు చేసిన బ్లాంక్ చెక్‌బుక్ కాగితాలు పడిపోయినవి. చెక్‌బుక్ కాగితాల వివరాలు: హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్, హైదర్‌గూడ బ్రాంచి, A/c. No. 50100295266441, చెక్ నెంబర్లు: 000001, 000002, 000003, 000004, 000005. దొరికినయెడల నాకు కాల్ చేయగలరు. ఫోన్: 9966363329. NT-326921

★నేను, అనగా ఆరెకట్ల హనుమంతరావు, S/o. సత్యనారాయణ, గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, వేలూరు, పంచాయతీ ఆఫీస్ దగ్గర, డోర్ నెం. 9-1035, తేది: 08-12-2024న హైదరాబాద్‌లోని అబిడ్స్ ఏరియాలో ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో సంతకాలు చేసిన బ్లాంక్ చెక్‌బుక్ కాగితాలు పడిపోయినవి. చెక్‌బుక్ హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంక్, హైదర్‌గూడ బ్రాంచి, A/c. No. 50100143851470, చెక్ నెంబర్లు: 000009, 000034, 000035, 000036, 000040, 000042, 000043, 000044, 000045, 000047, 000059, 000060, 000067, 000068, 000069, 000070, 000071, 000072, 000073, 000074, 000075, 000076, 000077, 000082, 000083, 000085, 000089, 000090, 000097, 000098, 000099, 000100, 000102, 000103, 000104, 000105. ఎవరికైనా దొరికినయెడల నాకు కాల్ చేయగలరు. ఫోన్: 9966363329. NT-326919

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించవలసిన నెంబర్లు... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన నివ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 40-1-483, 17, 3 & 5, Kishanpura, Rd. No. 10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

సరూర్‌నగర్ : 9182777805 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | అమీర్‌పేట్, మైత్రీవనం : 9182777126

మల్కాజిగిరి, E.C.I.L. : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఆరు దుకాణాలు దగ్ధం

బేగంపేట్, డిసెంబర్ 19: సికింద్రాబాద్ మోండా మార్కెట్‌లో గురువారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.. ఆరు దుకాణాలు కాలిపోయాయి. ఈ ఘటన మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. స్థ